క్లుప్తంగా

మంత్రి జూపల్లికి వినతి



కోడేరు: మండల కేంద్రంలో అంతర్రాష్ట్ర బండ లాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గురువారం పంచాయతీ కార్మికులు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించలేదని వెంటనే జీతాలు మంజూరు చేయాలని విన్నవించారు. సాయిబాబు, మహేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కల్వకుర్తి: పట్టణంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం పర్యటిస్తారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టిన కుల సంఘాల భవనాలు, డీఎంఎఫ్‌టీ కింద నిధులతో చేపట్టిన పనులను ఆయన ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి బుగ్గ వేంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేశారు. గురువారం గ్రామానికి చెందిన కౌకుంట్ల కేశవులు గౌడ్ రూ.1.16 లక్షలు, మాజీ సర్పంచ్ బాలస్వామి గౌడ్ రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను సన్మానించారు.

బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్‌గా పృథ్వీరాజ్

నాగర్‌కర్నూల్‌రూరల్: బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్‌గా పృథ్వీరాజ్‌ను గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ అధినేత్రి మాయవతికి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగ జేఏసీ అసెంబ్లీ కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్‌రూరల్: మాదిగ జేఏసీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ కమిటీని మాదిగ జేఏసీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వంగూర్ జయశంకర్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇన్‌చార్జ్‌గా సింగముల్ల రాము, కార్యదర్శిగా సురేందర్, ఉపాధ్యక్షుడిగా కాకులురి రాము, అధికార ప్రతినిధిగా గుణశేఖర్‌లు ఎన్నికయ్యారు.

దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన బొక్కల రాజు, బొక్కల వెంకటయ్యలకు సంబంధించిన వ్యవసాయం పొలంలో గురువారం అదే గ్రామానికి చెందిన రుద్రాక్ష మహేష్ పశువులు మేపుతున్నాడు. పశువులను పొలం తీసుకెళ్లు వారు మహేష్‌కు సూచించారు. దీంతో మహేష్ అకారణంగా కర్రతో బొక్కల రాజు తలపై కొట్టడంతో రక్తగాయాలయ్యాయి. బొక్కల వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

గడ్డివాము దగ్ధం

చారకొండ: మండలంలోని గోకారంలో గడ్డివాముకు గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమైంది. మొత్తం రూ.25 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు దామర్ల వెంకటయ్య తెలిపాడు.

అదుపుతప్పి లారీ బోల్తా: ట్రాఫిక్ జామ్

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో పత్తి గింజల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. గురువారం మండలంలోని మార్చాల వద్ద ఉన్న తిరుమల జిన్నింగ్ మిల్లు నుంచి పత్తి గింజల లోడ్‌తో లారీ బయలుదేరింది. పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాకు చేరుకోగానే వాహనం ఒకవైపునకు ఒరిగి బోల్తా పడింది. ఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

వీధిదీపాలు ఏర్పాటు చేయాలి



కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో కట్టెల మిషన్‌కు ఎదురుగా ఉన్న కాలనీలో కొన్ని రోజులుగా వీదిదీపాలు వెలగటం లేదు. రాత్రివేళ పూర్తిగా చీకటిమయం కావడంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. విషపురుగులు సంచరించడంతో భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు తెలిసినా చూసి చూడనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రైతుభరోసాపై సర్వే



తిమ్మాజిపేట మండలం గుమ్మకొండలో సర్వే చేస్తున్న అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: రైతు భరోసా అమలు కోసం జిల్లా వ్యాప్తంగా సాగుభూముల వివరాలు సేకరించేందుకు గురువారం వ్యవసాయ, రెవెన్యూశాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

■ వెల్దండ మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలకు భూముల సర్వే కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ కార్తీక్‌కుమార్ తెలిపారు. పంటల సాగుకు యోగ్యమైన భూములను గుర్తిస్తామన్నారు. పూర్తి సర్వే చేసి జిల్లా అధికారులకు నివేదికలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీను, ఏఓ శోభారాణి, ఏఈఓలు గణేష్, సురేష్, డాక్యనాయక్, లక్ష్మీప్రసన్న, విజయలక్ష్మి, విజిత, ప్రవీణ్, హమీబూనీసా, ఆర్ఐలు శంకర్, శైలజ, దయాకర్, సిద్దయ్య, తదితరులు ఉన్నారు.

■ పెద్దకొత్తపల్లి సాగు భూములను పరిశీలించేందుకు నాలుగు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు జేకే మోహన్ తెలిపారు. వీటితో పాటు ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్ కార్డుల పరిశీలన కూడ చేయనునట్లు పేర్కొన్నారు. ఈ నెల 17 నుంచి 20 వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. 21 నుంచి 24 వరకు మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేందర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



కల్వకుర్తి మండలం కురుమిద్దలో..

■ లింగాలలో తహసీల్దార్ పాండునాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేపట్టారు. సాగు భూములు, సాగుకు యోగ్యం కాని భూములు, ఇతరత్రా వాటిని గుర్తించడంలో నిమగ్నమయ్యారు. ఎమ్మార్వై సీతారాంనాయక్, ఏఆర్ఐ తిరుపతమ్మ, షోయబ్, సర్వేయర్ రాంబాబు, ఏఈఓలు రవికుమార్, శివానంద్ పాల్గొన్నారు.

■ చారకొండ మండలంలోని జూపల్లి, గోకారం, తిమ్మాయిపల్లి గ్రామాల్లో సాగు భూములను గుర్తించేందుకు సర్వే చేపట్టారు. తహసీల్దార్ సునీత, ఏఓ తనూజరాజ్, ఆర్ఐ రామకృష్ణ, ఏఈఓలు సుష్మ, అనూష, రాజు తదితరులు ఉన్నారు.

■ తిమ్మాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వే సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. తహసీల్దార్ రామకృష్ణయ్య, ఏఓ కమల్‌కుమార్, ఏపీఓ సత్యనారాయణ, ఏపీఎం శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ఏఈఓలు పాల్గొన్నారు.

మండలంలోని గుమ్మకొండ గ్రామ సమీపంలో ఏడీఏ వాసు రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి నాలా భూములను ఆయన పరిశీలించారు. ఏఓ కమల్‌కుమార్, ఆర్ఐ రవిచంద్ర, ఏఈఓలు ఉన్నారు.

■ తెలకపల్లి మండలంలోని గౌతమ్‌పల్లి, బండపల్లి, చిన్నముద్దునూరు, నడిగడ్డ గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఆయా గ్రామాలలో సాగుకు యోగ్యంకాని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించారు. సర్వే సిబ్బందికి తహసీల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఏఓ నర్మదా, ఎంపీఓ వెంకటయ్య, ఏపీఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

■ రేషన్‌కార్డుల కోసం దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ పరిశీలించారు. ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గణేష్, తదితరులు ఉన్నారు.

■ రేషన్‌కార్డుల జారీ కోసం చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ కోరారు. పట్టణంలోని పలు వార్డులలో చేపడుతున్న సర్వేను ఆయన పరిశీలించారు.



వెల్దండలో భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ కార్తీక్‌కుమార్



పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..

■ కోడేరు మండల కేంద్రంతో పాటు రాజాపూర్, పస్పుల, తదితర గ్రామాల్లో అధికారులు సర్వే నిర్వహించారు. తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ సురేందర్, జమ్ములయ్య, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

■ తాడూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలను తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఓ సందీప్ కుమర్‌రెడ్డిలు క్షేత్రస్థాయిలో సందర్శించి, వివరాలు సేకరించారు.

■ కల్వకుర్తి మండలానికి 719 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఈ మేరకు దరఖాస్తులదారుల ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో వివరాలు పరిశీలిస్తునట్లు ఎంపీడీఓ వెంకటరాములు పేర్కొన్నారు. మండలంలోని జిల్లెల్ల, కురుమిద్ద గ్రామాలలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు.

ఉద్దేశపూర్వకంగానే మాజీ ఎమ్మెల్యే గొడవ



మాట్లాడుతున్న ఛత్రునాయక్

అచ్చంపేట/మన్ననూర్: అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో బుధవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఉద్దేశపూర్వకంగా గొడవ సృష్టించారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చత్రునాయక్ అన్నారు. గురువారం అచ్చంపేట క్యాంపు కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పూజలు చేస్తుండగా అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ రావడంతో ముందస్తు జాగ్రత్త కోసం పోలీసులు కొంచెం సమయం ఆగాలని సూచిస్తే కులం పేరుతో రాద్ధాంతం చేసి గొడవ చేయడం సిగ్గు చేటన్నారు. ఆయన హయంలో అనేక అరాచకాలు చేశారని ఇప్పటికైనా చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పిన ఆయనలో మార్పు రావడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో హింస, దౌర్జన రాజకీయాలకు చోటు లేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డిపై నిరాదరణ ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో కుంద మల్లికార్జున్, జైపాల్, జబ్బు వెంకట్‌యాదవ్, చింతల రాజ్‌గోపాల్, కృష్ణనాయక్, దేవేందర్, శివ, శత్రునాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

కల్వకుర్తి రూరల్: మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య, మహేష్‌లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. మార్చాలలో అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్‌రెడ్డి రూ.5వేలు సమకూర్చగా గ్రామ నాయకులు రూ.5 వేలు కలిసి మొత్తం రూ.10వేలను బాధిత కుటుంబానికి గ్రామస్తులు అందజేశారు. మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, భీమయ్య తదితరులు ఉన్నారు.

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బుక్ కీపర్‌గా పనిచేస్తున్న మదన్‌మోహన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. 1997–98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం



కల్వకుర్తి మండలం తోటపల్లిలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం



సీతారామారావును సన్మానిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. అదనపు కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న కే సీతారామారావుకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి కలెక్టర్ మాట్లాడారు. అదనపు కలెక్టర్ జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం సీతారామారావు మాట్లాడుతూ విధినిర్వహణలో సహకరించిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దేవసహాయం, అమరేందర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అరుణా రెడ్డి, యాదగిరి, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు రమేష్, రాంలాల్, ఖాజా అలీ అఫ్సర్, ఫిరంగి, రజినీ, నరేందర్ రెడ్డి, రామ్మోహన్‌రావు, సీతారాం నాయక్, శ్రీనివాసులు, స్వరాజ్యలక్ష్మి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. రైతులు, కార్మికులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లా నాయకుడు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, పొదిల్ల రామయ్య, అశోక్, సత్యనారాయణ, ఏటిగడ్డ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తాడూరు: మండల కేంద్రంలో గురువారం ఎస్ఐ గురుస్వామి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ పాటు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఆలయ మండపానికి భూమి పూజ



చారకొండ: మండలంలోని జేపల్లిలో రేణుక ఎల్లమ్మ దేవాలయం మండప నిర్మాణానికి గురువారం గ్రామస్తులు, నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు శేఖర్, తిరుపతయ్య, అశోక్, వెంకటేష్, వెంకటయ్య, సీతారాములు, రఘునందర్, భిక్షపతి, లక్ష్మయ్య, రమేష్, యాదగిరి, గ్రామస్తులు వెంకటయ్య , శ్రీనివాసులు ఉన్నారు.

మండల ఏర్పాటుకు సమష్టిగా పోరాడుదాం



సమావేశానికి హాజరైన నాయకులు, ప్రజలు

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరును మండల కేంద్రంగా ఏర్పాటుచేసే వరకు సమష్టిగా పోరాడుదామని గ్రామస్తులు, యువకులు అన్నారు. గురువారం వెల్టూరు స్టేజీ వద్ద ఉన్న ఫంక్షన్‌హాల్‌లో మండల ప్రతిపాదన సమావేశంలో నిర్వహించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉప్పునుంతల మండల కేంద్రానికి రావడానికి అచ్చంపేట మీదుగా దాదాపుగా 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న 27 గ్రామ పంచాయతీలకుగాను 14 గ్రామ పంచాయతీలతో కలిసి వెల్టూరును మండల కేంద్రం చేయాలని ప్రతిపాదించారు. గ్రామ పంచాయతీల తీర్మాణాల కోసం గ్రామస్థాయిలో మండల సాధన కమిటీలను ఏర్పాటు చేయడానికి సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ఆయా గ్రామాల నాయకులు జగత్ రెడ్డి, విజేందర్‌రెడ్డి, రంగారెడ్డి, బాలకిష్టారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగయ్యగౌడ్, రఘుపతిరెడ్డి, లింగమయ్య, నిరంజన్, సురేష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా జైపాల్‌రెడ్డి జయంతి



వెల్దండ మండలం కొట్రచౌరస్తాలో జైపాల్‌రెడ్డి విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్‌నాయకులు

కొల్లాపూర్: మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి 83వ జయంతిని గురువారం కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులకు మిఠాయిలు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాది మధుసూదన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాముయాదవ్, నాయకులు బండి వెంకట్‌రెడ్డి, బాలపీరు, జమీల్‌అహ్మద్‌ఖాన్, జుబేర్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ చౌరస్తాలో మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు భూపతిరెడ్డి, ఆనంద్ కుమార్, బచ్చు రామకృష్ణ, సంజీవ్ కుమార్‌యాదవ్, మోతీలాల్‌నాయక్, మట్ట వెంకటయ్యగౌడు, పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, బాలస్వామిగౌడు, కృష్ణ, తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హైదరాబాదులో స్ఫూర్తి స్థల్‌లో నివాళి అర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి జైపాల్ రెడ్డి చేసిన సేవలను ఆయన కొనియాడారు.



నివాళులర్పిస్తున్న ఆశాదీప్ రెడ్డి

– కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని కొట్ర చౌరస్తా వద్ద మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటుగా కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌యాదవ్, కౌన్సిలర్లు శ్రీను, బాలు, ఎజాస్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి



సభ్యత్వం ఇస్తున్న బచ్చు రామకృష్ణ

కల్వకుర్తి రూరల్: ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి కోసం కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. గురువారం కొట్ర మాజీ సర్పంచ్ బాలస్వామికి సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న చారగొండలో, 28న జిల్లా మహాసభకు ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ, జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య ఉన్నారు.

సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



దాడుల్లో బెల్లం పానకం ధ్వంసం

చారకొండ: మండలంలోని రాంపురం గ్రామ సమీపంలో ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాలు గురువారం సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకునట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. వచ్చే నెల 15వ తేదీ వరకు దాడులు నిర్వహిస్తామన్నారు. సారా తయారీ, విక్రయాలు చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ కవిత, చారకొండ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బహుమతులు అందజేత



పెద్దకొత్తపల్లిలో బహుమత అందుకుంటున్న శ్రావణ్‌కుమార్ రావు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దకారుపాములలో నిర్వహించిన అంతర్రాష్ట్ర న్యూ కేటగిరి విభాగం బండలాగుడు పోటీలలో చంద్రకల్ గ్రామానికి చెందిన వరదరాజుల శ్రావణ్ కుమార్‌రావు సంబంధించి వృషభరాజులు మొదటి స్థానంలో నిలిచాయి. పెద్దకొత్తపల్లిలో ఈ నెల 15న వృషభరాజులు బండను 4754 ఫీట్లు లాగి మొదటి బహుమతి రూ.50 వేలు, 16వ తేదీన పెద్దకారుపాములలో 4160 ఫీట్లు లాగి మొదటి స్థానంలో నిలిచి రూ.50 వేల బహుమతి గెలుపొందాయి. మొదటి బహుమతిని మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, భీరం శ్రీనివాస్ రెడ్డి, మైసమ్మ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, జూపల్లి అరుణ్ ఉన్నారు.

క్రికెట్ విజేతలకు..

చారకొండ: మండల కేంద్రంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి విజేత చారకొండ అంబేడ్కర్ జట్టు, రెండో విజేత చారకొండ జట్టుకు గురువారం బహుమతులు అందజేశారు. వెంకటేష్, యాతం శ్రీను, తిరుమల లావణ్య మరికొంత మంది సహకారంతో మొదటి బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలను మాజీ జడ్పీటీసీ వెంకట్‌గౌడ్ అందజేశారు. మాజీ ఎంపీటీసీలు లక్ష్మణ్, అంజయ్య, నాయకులు శంకర్ గౌడ్, యూత్ నాయకులు గణేష్‌గౌడ్, శివ, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

లింగాల: మండలంలోని రాయవరంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలో గెలుపొందిన జట్లకు గురువారం బహుమతులు అందజేశారు.మల్లయ్య,స్వామి పాల్గొన్నారు.

ఈదమ్మమాందాతలకు ప్రత్యేక పూజలు

వెల్దండ: మండలంలోని చెర్కూర్ ఈదమ్మమాందాత ఉత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, విజితారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలను అలంకరించి పూజలు చేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. నాయకులు నర్సింహముదిరాజ్, భీమయ్యగౌడు, మైసయ్య, రామచంద్రయ్య, నిరంజన్, అశోక్, యాదగిరి, శేఖర్, ప్రసాద్, భాస్కర్‌రావు, భాషగౌడు, సత్యం, లాలయ్య, ప్రవీణ్, సందీప్, దశరథ్, రవికుమార్, సాయి, తదితరులు ఉన్నారు.



పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి